www.astramtelugu.com

# అస్త్రం

డిజిటల్ తెలుగు దినపత్రిక

నిజామాబాద్ - కామారెడ్డి

శనివారం | 13 | మార్చి | 2025 | పేజీలు : 4

## నేటి పంచాంగం



15మార్చి 2025 శనివారం (స్థిరవాసరః) శ్రీ క్రోధి నామసంవత్సరం ఉత్తరాయణం:శిశిర ఋతువు ఫాల్గుణమాసం కృష్ణపక్షం సూర్యోదయం ఉ.6:27 సూర్యాస్తమయం సా.6:22 తిథి పాడ్యమి మ 2:35 వరకు తరువాత విదియ, నక్షత్రం : ఉత్తర ఫల్గుని(ఉత్తర)ఉ. 8:49 వరకు తరువాత హస్త యోగం : గండ మ.1:57వరకు కరణం : కౌలవ మ.2:35వరకు తైతుల తె.3:45+వరకువరకు వర్జ్యం : సా..6:18నుండి రా.8:05వరకు దుర్ముహూర్తం: ఉ 8:03 నుండి ఉ. 8:50 వరకు రాహుకాలం : ఉ 9:26నుండి ఉ 10:55వరకు బ్రహ్మ ముహూర్తం : తె.4:51నుండి తె. 5:39వరకు అభిజిత్ ముహూర్తం : మ.12:01 నుండి మ.12:48 వరకు రోజుకోరెమెడి : ప్రతి శుక్రవారం ఐదు బిల్వపత్రాలకు తేనెపూసి, ఇంట్లోని ఒక మూల చీమల కోసం ఆహారంగా పెట్టున, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి. సర్వేజనా సుఖినోభవంతు

డా. యోగిరాజ్ వైద్య (ఆస్ట్రాలజర్),
సెల్ : 7207377736



# హున్నాలో కొనసాగిన పిడిగుద్దులాట

## ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు, పోలీసులు

**అస్త్రం / బోధన్:** వందేళ్ళ నుంచి అనాదిగా వస్తున్నా ఆచారం ప్రకారం పీడీగుద్దుల ఆటను గ్రామస్తులు కొనసాగించారు. పోలీసులు అంక్షలు పెట్టిన ఆటను శుక్రవారం కొనసాగించారు. నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని హున్నా గ్రామంలో పురాతన కాలం నుంచి విచిత్రమైన పీడీగుద్దుల( కొట్టుకోవడం) ఆటను హోలీపండుగా సందర్భంగా గ్రామస్తులు నిర్వహించారు. కంప్యూటర్ యుగంలోను ఎన్నో కొత్తకొత్త టెక్నాలజీలు, మార్పులు వస్తున్నా గ్రామస్తులు మాత్రం పురాతన పీడీగుద్దుల ఆటను నమ్ముకొని కొనసాగించారు.

పోలీసుల ఎన్ని అంక్ష లు పెట్టిన గ్రామస్తులు 10నిమిషాల పాటుగా ఆటను కొనసాగించారు. ఈఆటలో గ్రామస్తులు ఒక రిపై ఒకరు పీడీగుద్దులతో కొట్టుకున్నారు. ఈ ఆటను చూడడానికి నిజామాబాద్ జిల్లావాసులే కాకుండ మ మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి తండోపాతండాలుగా తరలివచ్చి ఆటను తిలకించారు.

**ఆట తీరు ఇలా....**

గ్రామంలోని ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయారు. గ్రామం మధ్యలో ఉన్నా చావిడి వద్ద ఉన్నా ఖాళీ స్థలంలో రెండు వైపులు



కట్టెల పాతారు. రెండు కట్టెల మధ్యన బలమైన దొడ్డును కట్టినారు. తాడుకు ఇరువైపుల రెండు వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. ఆటకు ముందుగా గ్రామస్తులు గ్రామదేవతలకు పూజలు చేసి, ఆనంతరం గ్రామంలోని మిగతా 2లో

# రిమాండ్ ఖైదీ మృతిపై కుటుంబీకుల ఆందోళన..



ఆసుపత్రి ముందు బైటయించి ధర్నా..

పోలీసులే కొట్టి చంపారని ఆరోపణ..

మృతిపై విచారణ చేపడుతామని ఏసీపీ హామీ...

**అస్త్రం / ఇందూరు ప్రతినిధి :** పోలీస్ కస్టడీలో ఉన్న వ్యక్తి మృతి చెందటం పట్ల మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా ఆసుపత్రి వద్ద శుక్రవారం ఉదయం నుంచి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మృతుడు పెద్దపల్లి మిగతా 2లో



# అక్రమ మొరం తరలింపును అడ్డుకొన్న గ్రామస్తులు

అందుబాటులో లేని రెవిన్యూ అధికారులు

రెవెన్యూ అధికారుల కనుసన్నలోనే అక్రమం...?

**అస్త్రం/బోధన్:** మొరం టిప్పర్ల వల్ల తమ గ్రామంలోని రోడ్లన్నీ పాడవుతున్నాయని, సెలవు రోజుల్లో కూడా మొరం తరలిస్తున్నారని ఆరోపిస్తూ ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు మొరం టిప్పర్లను అడ్డుకున్నారు నిరసన వ్యక్తం చేశారు. వడ్డేపల్లి శివారులో మొరం నింపుకొని టిప్పర్ల ద్వారా గ్రామంలో నుండి వెలుతుండడంతో గ్రామంలో రోడ్లు పాడవుతున్నాయని పలువురు గ్రామస్తులు మొరం టిప్పర్లను అడ్డుకుని నిలిపి వేశారు. తమ గ్రామం శివారులో మొరం రవాణాకు అనుమతి లేకున్నా హోలీ పండగ రోజు సెలవుదినమైనా మొరం తరలింపు మాత్రం మిగతా 2లో

# గూగుల్ మ్యాప్‌తో పొదల్లోకి కారు...

తప్పిన ప్రమాదం

**అస్త్రం /కామారెడ్డి:** గూగుల్ తల్లి మ్యాప్ ఆధారంగా ప్రయాణం చేసిన ఓ కుటుంబం కష్టాలపాలై పెద్ద ప్రమాదం తప్పింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. బాసర సరస్వతి సన్నిధిలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసేందుకు హైదరాబాద్ ఈసీఐఎల్‌కు చెందిన ఓ కుటుంబం కారులో బయలుదేరారు. అయితే బాసరకు వెళ్లేందుకు వారికి దారి తెలియకపోవడంతో గూగుల్ మ్యాప్‌ను ఆధారంగా చేసుకుని

మిగతా 2లో



# హున్సాలో కొనసాగిన పిడిగుద్దులాట

(మొదటిపేజీ తరువాయి)

గ్రామపెద్దమనుషులు పటేల్, పట్వారీలను డప్పులు బాజాలతో పిడీగుద్దుల ఆట నిర్వహించే స్థలం వద్దకు తీసుకవచ్చారు. ఆట వద్దకు కులాలవారిగా గ్రామస్తులందరు చేరుకోగానే తాడుకు ఇరువైపుల రెండు వర్గాలుగా విడిపోతారు. రెండు వైపుల నుంచి ప్రజలు చేతులతో ఒకరిపై ఒకరు పీడీగుద్దులతో కొట్టుకున్నారు. ఇలా సుమారు 10 15 నిమిషాల వరకు పీడీగుద్దులతో కొట్టుకున్నారు. ఈ ఆటలో కొందరి ముఖంపై , చేతులు, వీపులపై పీడీగుద్దులతో కొట్టుకున్నారు. ఇలా ఆట ముగిసిన తర్వాత గాయలైన వారికి తెల్లసున్నంతో గాయంపై పూసుకుంటారు. ఆనంతరం ఒకరినోకరు అలింగనం చేసుకున్నారు. ఆట స్థలం నుంచి డబ్బులు బాజాలతో హోలీ కేకలువేస్తు గ్రామంలో తిరిగారు.

### ఆట నిర్వహించకపోతే గ్రామానికే అరిష్టాం

ప్రతియేట హోలీ పండుగా రోజున పీడీగుద్దుల ఆట నిర్వహించకపోతే గ్రామానికే అరిష్టాం వస్తుందని గ్రామస్తుల నమ్మకం. ఆట నిర్వహిస్తే సుఖసంతోషాలతో పాటుగా పాడిపంటలు పుష్కలంగా పండుతాయని గ్రామస్తుల నమ్మకం, పీడీగుద్దుల ఆటకు ముందుగా కుస్తీ పోటీలు నిర్వహించారు. హోలీరోజున గ్రామానికి చెందిన వారు వేరే ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన, ఉద్యోగాలు చేస్తున్ననారు, ఆడబిడ్డలు ఖచ్చితంగా హోలీ రోజున గ్రామానికి చేరుకున్నారు. ప్రతిఇంటిలోను ఆటపడుచులు, బందుమిత్రులతో కళకళాలాడుతుంటాయి..

### కుస్తీ పోటీలు జాతర ఏర్పాట్లు

పీడీగుద్దులాట సందర్భంగా గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీలలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలే కాకుండ మహారాష్ట నుంచి మల్లయోదులు తరలివచ్చి పాల్గోన్నారు. ఆచారం ప్రకారంగా ప్రతియేట కుస్తీల పోటీలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. అలాగే గ్రామంలో జాతర ఏర్పాట్లు చేశారు.

### పోలీసుల బందోబస్తు

బోధన్ రూరల్ సీఐ విజయబాబు ఆధ్వర్యంలో గ్రామంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. పీడీగుద్దులాట సందర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈబందో బస్తులో సివిల్ పోలీసులతో పాటుగా స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గోన్నారు.

# రిమాండ్ ఖైదీ మృతిపై కుటుంబీకుల ఆందోళన..

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాకు చెందిన ఆలకుంట సంపత్ జగిత్యాల జిల్లాలో శ్రీ రామ ఇంటర్ నేషనల్ మ్యాన్ పవర్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు . ఈక్రమంలో గల్ఫ్ లో ఉద్యోగాల పేరిట సంపత్ తమను మోసం చేశారని సైబర్ పోలీసులకు నిజామాబాద్ కు చెందిన కొందరు బాధితులు ఫిర్యాదు చేసారు. దీంతో ఈ నెల 4న సంపత్ తో పాటు మరో యువకున్ని పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్ తరలించారు . నిందితులను విచారణ పేరిట ఈనెల 12 న కస్టడీలోకి తీసుకుని విచారణ చేపట్టారు.. అయితే గురువారం రాత్రి సంపత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చారు. అయితే విచారణ పేరిట సంపత్ ను పోలీసులే కొట్టి చంపారని ఆరోపిస్తు మృతిని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ధర్నా చేపట్టి రాస్తా రోకో నిర్వహించారు. దీంతో అధికారులు రంగ ప్రవేశం చేసి విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు...

### సంపత్ మృతిపై విచారణ నిర్వహిస్తున్నాం...ఏసీపీ రాజా వెంకటరెడ్డి

కన్సల్టెన్సీనిర్వాహకుడు సంపత్ ను పోలీసులే కొట్టి చంపారని ఆరోపిస్తూ మృతుని బంధువులు ఆసుపత్రి ముందు ధర్నాకు దిగగా సమాచారం అందుకున్న నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకటరెడ్డి హుటాహుటిన ఆస్పత్రి వద్దకు చేరుకుని డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సంపత్ ఆసుపత్రిలోనే కుప్పకూలి చనిపోయాడని, ఇది వైద్యులు కూడా చూశారని చెప్పారు. రిమాండ్ ఖైదీగా ఉన్న సంపత్ మృతి పై ఎంక్వయిరీ జరుగుతోందని, ఆసుపత్రి లో ముగ్గురు వైద్యుల బృందం సంపత్ మృతదేహానికి పోస్టుమార్టం చేస్తారని తెలిపారు. అలాగే అనుమానస్పద మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# రెంజల్ మండలంలో పంటలను పరిశీలించిన అధికారులు





సెల్ఫీ తో రైతు వీడియో వైరల్....

**అస్త్రం /ఇందూరు ప్రతినిధి :** సాగునీరు లేక వరిపంటలు ఎండిపోతున్నాయని సోషల్ మీడియాలో వచ్చిన పోస్టులకు అధికారులు కదిలారు. ఎట్టకేలకు వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో పంటల పరిశీలనకు వచ్చారు. రెంజల్ మండలంలోని నీలా గ్రామంలో పసుపు వాగు పక్కన ఉన్న సుమారు 100 ఎకరాల పంట పొలాలకు నీరు అందక బీడు వారుతున్నాయని స్థానిక రైతులు సోషల్ మీడియా ద్వారా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి తెలిసేలా పోస్టులు చేశారు. సోషల్ మీడియా పోస్టులపై స్పందించిన రెంజల్ మండలం ఏఈ, ఏవో, ఇరిగేషన్ అధికారులు పంట పొలాల వద్దకు వెళ్లి పరిశీలించామన్నారు. నీటివిడుదలకు చర్యలు తీసుకొని పంటలను పరిరక్షిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్ని రోజుల పాటు సాగునీటి కొరత ఉంటే మరో 300 ఎకరాల్లో సైతం పంటలు ఎండిపోయే ప్రమాదముందని స్థానిక రైతులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఎలాగైనా సాగునీరందించి తమ పంటలను రక్షించాలని రైతులు వేడుకొంటున్నారు. మాజీ వైస్ ఎంపీపీ యోగేశ్, రైతులు గంగాధర్, రాములు ఉన్నారు.

### ఎండుతున్న పంటలపై రైతు సెల్ఫీ ...

ఎండుతున్న పంటలపై ఓ రైతు విన్నూత్నంగా సెల్ఫీతో సమాచారంను సోషల్ మీడియాలో పోస్ట్ చేసాడు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సొంత మండలం లింగాపూర్ గ్రామంలో పంటకు సాగునీరు అందడం లేదని రైతు తన ఆవేదనను వ్యక్తం చేసాడు.తన ఎనిమిదిన్నర ఎకరాల పొలం పొట్ట దశలో ఉందని లింగాపూర్ వాగు ఎండిపోయి ఇప్పుడు నీరు అందడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయింది అని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ విషయాన్ని సదరు రైతు సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియా లో వైరల్ చేసాడు.

# వరిపంటలను పరిశీలించిన బీజేపీ నాయకులు



**అస్త్రం / బోధన్:** బోధన్ మండలంలోని ఊట్ పల్లి, అమ్దాపూర్ శివారులోని డీ40కెనాల్ కింద ఉన్నా వరి పంటలను బీజేపీ నాయకులు శుక్రవారం పరిశీలించారు.

ఈసందర్బంగా బీజేపీ నాయకులు మాట్లడుతూ డీ40కెనాల్ ద్వారా నిజాంసాగర్ నీరు వదిలి 12రోజులైన వరిపంటపోలాలకు నీరు అందడం లేదని వాపోయారు. వరిపంటలు పోట్టదశలో ఉన్నాయని తెలిపారు. నీరు అందకపోవడంతో వరిపొలాల్లో పంటలు ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయని తెలిపారు. సాగునీరు అందకపోవడంతో బోరుబావులు ఉన్నా రైతులకు ప్రతినెల 5వేలు చెల్లించి సాగునీరు తీసుకుంటున్నామని తెలిపారు. ఇరిగేషన్ అధికారులకు అడిగితే హోలీ పండుగా తర్వాత సాగునీరు వదులుతామని కట్టుకథలు చెబుతున్నారని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన ఇరిగేషన్ అధికారులు స్పందించి సాగునీటిని అందించాలని రైతులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి సస్పెన్షన్‌పై సీఎం దిష్టి బొమ్మదహనం



**అస్త్రం / కామారెడ్డి:** మాజీ మంత్రి, బిఆరెస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ స్పీకర్ పై అనుచిత వాఖ్యలు చేసాడని ఆరోపిస్తూ అసెంబ్లీ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ చేయడంతో నిరసనగా మాజీ ఎమ్మెల్యే , గంప గోవర్ధన్, బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబొద్దీన్ ఆదేశానుసారం కామారెడ్డి నిజాంసాగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షధోరణి అవలంబిస్తుందని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే సస్పెన్షన్ చేయడం దారుణమని నాయకులు పేర్కొన్నారు. వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు ,పార్టీ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కుంబాల రవి యాదవ్, సీనియర్ నాయకులు లక్ష్మి నారాయణ, మల్లేష్ యాదవ్, గోపీగౌడ్, గెరిగంటి చెలిమెల భాను తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ మ్యాప్‌తో పొదల్లోకి కారు...

(మొదటిపేజీ తరువాయి)

శుక్రవారం తెల్లవారుజామున కారులో బయలుదేరారు.అయితే భిక్కనూరు వద్దకు రాగానే జాతీయ రహదారి గుండా కాకుండా భిక్కనూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వైపు నుంచి అంతంపల్లి గ్రామం వెళ్లే దారిని గూగుల్ మ్యాప్ చూపించింది. దీంతో వారు అలాగే గూగుల్ మ్యాప్ ను ఫాలో అవుతూ వెళ్లగా అదుపుతప్పిన కారు పొదల్లోకి దూసుకెళ్లింది. మట్టిలో ఇరుక్కుపోయిన కారులో నుంచి అతికష్టంమీద బయటకు వచ్చిన వారు.. రోడ్డుపైకి వచ్చి 100కి డయల్ చేశారు. దీంతో పోలీసులు ఆస్థలానికి వచ్చి జేసీబీ సహాయంతో కారును బయటకు తీయించారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకొన్నారు. తర్వాత వారు అదే కారులో బాసరకు బయలుదేరి వెళ్ళారు..

# అక్రమ మొరం తరలింపును అడ్డుకొన్న గ్రామస్తులు

(మొదటిపేజీ తరువాయి)

ఆగడం లేదు. సెలవు దినం కావడంతో రెవెన్యూ అధికారులు ఉండరనే అక్రమంగా మొరం రవాణ చేస్తున్న ట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.. శనివారానికి రెవెన్యూ అధికారుల నుండి అనుమతి తీసుకొని , శుక్రవారం నుండే మొరం రవాణా ప్రారంబించారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఈ విషయమై గ్రామస్తులు మండల తహసీల్దార్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ప్రయత్నించగా తహసీల్దార్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి వుండడంతో అధికారుల వైఖరిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారుల అండదండలతోనే దర్జాగా మొరం అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు అక్రమ మొరం రవాణాపై ఉక్కుపాదం మోపాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



# ఆదివారం నుండి ఎడపల్లి రేణుక ఎల్లమ్మ మారు పండుగ



**అస్త్రం /ఎడపల్లి :** ఈ నెల 16 ఆదివారం నుండి ఎడపల్లి రేణుకా ఎల్లమ్మ మారు పండగ ఉత్సవాలు ప్రారంభం కానున్నట్లు ఎడపల్లి కౌండిన్య గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మారు పండగకు సంబందించిన కరపత్రాలను కౌండిన్య గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరం క్రితం నూతన రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణం చేపట్టి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట చేయడం జరిగిందని అన్నారు. ఆలయం నిర్మాణం జరిగి సంవత్సరం పూర్తయిన సందర్బంగా ఆలయంలో రేణుక ఎల్లమ్మ తల్లి మారు పండగ మహోత్సవాలు ఈనెల 16 నుండి తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. 16 వ తేదీన పోచమ్మ బోనాలు, 17 న ఉదయం పుట్టకు దని పోయడం, సాయంత్రం లంద దగ్గరకు పోవడం, రాత్రికి ఎల్లమ్మకు బోనాలు తీయడం జరుగుంతుందన్నారు. అలాగే 18 న ఎల్లమ్మ కు మైలలు తీయుట, బియ్యం సుంకు, లగ్గం నాగ వెల్లి తో పాటు గావు పట్టే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అలాగే 17, 18 తేదీల్లో అన్నదానం కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని దీనికి గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఎల్లా గౌడ్, రవి గౌడ్, ప్రభాకర్ గౌడ్, అశోక్, మల్ల గౌడ్, నటరాజ్ గౌడ్, నాగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా హోలీ పండుగ

అస్త్రం / ఎడపల్లి :హోలీ పండుగ పురస్కరించుకొని సార్గమ్మ లేని గ్రామలైన ఎడపల్లి మండల కేంద్రంతో పాటు మంగల్పాహాడ్, కుర్నపల్లి, ఒడ్డాపల్లి ,ధర్మారం, ఠాణాకలాన్ ,ఏఆర్పీ క్యాంప్ తదితర గ్రామాల్లో శుక్రవారం హోలీ పండగను ప్రజలు ఘనంగా నిర్వహించారు.గురువారం కామదహణం నిర్వహించారు. అనంతరం శుక్రవారం యువత, చిన్నా, పెద్ద హోలీ పండగను రంగులు జల్లుకొని ఉత్సాహంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించగా కుర్ణపల్లి గ్రామంలో హోలీ పండుగ రోజు ప్రత్యేకత ఉంటుంది.

ఈ గ్రామంలో గ్రామప్రధాన కూడాలిలో ఉమా మహేశ్వర ఆలయం వద్ద 90 కిలోల బరువుండే బండరాళ్ల గుండ్లను ఎత్తే పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మేరకు పలువురు యువకులు ఆ గుండ్లను ఎత్తేందుకు పోటీపడ్డారు. గుండ్లను ఎత్తిన యువకులను గ్రామ పెద్దలు అభినందించారు.



# ఇది ప్రభాస్ క్రేజ్ అంటే..



కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రభాస్ తన క్రేజ్ని అమాంతం పెంచుకుంటున్నాడు. మధ్యలో కొన్ని ఫ్లాపులు పలకరించిన తర్వాత వరసగా హిట్స్ అందుకుంటున్నాడు. బాహుబలి సినిమాతో వరల్ వైడ్ గా అభిమానులను సంపాదించుకున్న ప్రభాస్.. సలార్, కల్కి సినిమాలతో సూపర్ సక్సెస్ అందుకొని తన సత్తా ఏంటో నిరూపించాడు. ఇక ప్రభాస్ తన తర్వాతి సినిమాల లైనప్ చూస్తే దుమ్ము రేపడం ఖాయం. ప్రస్తుతం మారుతితో రాజా సాబ్ అనే సినిమా చేస్తున్న ప్రభాస్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. ఆ తర్వాత సందీప్ రెడ్డితో 'స్పిరిట్'.. సలార్ 2, కల్కి 2 చిత్రాలలో నటించనున్నారు.ఇక ప్రభాస్ నటించిన సలార్ చిత్రం ఎంత పెద్ద హిట్టైందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా భారీ యాక్షన్ డ్రామాగా రూపొంది ప్రభాస్ అభిమానులకి మంచి ఫీస్ట్ అందించింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 21న రీరిలీజ్ చేయబోతున్నారట. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ స్టార్ట్ అయ్యాయి. పది అంటే పది నిమిషాల్లో థియేటర్లో నాలుగు షో టికెట్స్ సేల్ కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. హైదరాబాద్ సిటీలోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ థియేటర్లలో సుదర్శన్ హాలులో సలార్ చిత్రం రీరిలీజ్ అవుతుంది. ఈ థియేటర్లో సినిమా చూడడం ఒక అనుభూతి మాదిరిగా ఉంటుంది. అందులో ప్రభాస్ సినిమా చూస్తే ఆ థ్రిల్లే వేరు. అందుకే జనాలు సలార్ సినిమా రీరిలీజ్ చూసేందుకు ఎగబడుతున్నారు. ఈ సినిమా కలెక్షన్స్ విషయంలో సరికొత్త రికార్డ్ క్రియేట్ చేయడం ఖాయం అంటున్నారు.ప్రస్తుతం ప్రభాస్ రెండు పడవల మీద ప్రయాణం చేస్తున్న విషయం తెలిసిందే . ఒక వైపు మారుతి దర్శకత్వం వహిస్తున్న 'ది రాజా సాబ్' చిత్రీకరణలో పాల్గొంటూనే మరొక వైపు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ షూటింగ్ పూర్తి చేస్తున్నాడు.

కొన్ని రోజులు ఒక సినిమా ఇంకొన్ని రోజులు వేరే సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు పూర్తయ్యాక సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్' సినిమా చేయనున్నట్టు తెలుస్తుంది. అయితే స్పిరిట్ సినిమా చేసే సమయంలో సందీప్ పూర్తిగా ప్రభాస్ని లాక్ చేయనున్నాడు. ఇక ఈ మూవీ తర్వాతే ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్' సీక్వెల్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ చేయనున్నాడని అంటున్నారు.

# ఓటీటీలోకి బ్రహ్మా ఆనందం..



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన కామెడీ ఎంటర్టైనర్ 'బ్రహ్మ ఆనందం'. ఈ సినిమాకు ఆర్వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహించగా.. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటించాడు. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రాహుల్ యాదవ్ నక్కా ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు బ్రహ్మానందం, రాజా గౌతమ్ నటనకు ప్రశంసలు అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంద. ప్రముఖ ఓటీటీ వేదిక ఆహాలో ఈ చిత్రం మార్చి 14 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నిర్వహాకులు ప్రకటించారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. బ్రహ్మ అలియాస్ బ్రహ్మానందం (రాజా గౌతమ్) ఒక రంగస్థల నటుడు. చిన్నప్పుడే తన తల్లిదండ్రులను కోల్పోయి, స్వార్థంతో కూడిన జీవితాన్ని గడుపుతూ, నాకు నేనే సరిపోతాను అన్నట్లుగా ఒంటరిగా బతుకుతుంటాడు. ఎప్పటికయిన పెద్ద నటుడు అవ్వాలనే కోరికతో జీవిస్తుంటాడు. అయితే తన కలలను సాకారం చేసుకునే క్రమంలో తన గురువు సాయంతో దిల్లీలో జరగనున్న కళారంగ్ మహోత్సవంలో నాటకం వేసే అవకాశాన్ని అందిపుచ్చుకుంటాడు. అయితే ఈ నాటకంలో పాల్గొనాలి అంటే రూ.6 లక్షలు చెల్లించాలని నిర్వాహకుడు షరతు పెడతాడు. దీంతో ఆ డబ్బు ఎలా అయిన సంపాదించాలని బ్రహ్మ ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమవుతాడు. ఇదే టైంలో వృద్ధాశ్రమంలో ఉంటున్న తన తాత మూర్తి అలియాస్ ఆనంద రామ్మూర్తి (బ్రహ్మానందం) బ్రహ్మను కలుస్తాడు.కోదాడ సమీపంలో తన పేరు మీద ఆరు ఎకరాల భూమి ఉందనీ, తాను చెప్పిన విధంగా చేస్తే ఆ ఆస్తిని తనకు ఇస్తానని బ్రహ్మకు చెబుతాడు.

ఈ మాటలతో బ్రహ్మను గ్రామానికి తీసుకెళ్తాడు మూర్తి. అక్కడికి చేరిన తర్వాత ఏం అయ్యింది? మూర్తి నిజంగా ఆ భూమిని బ్రహ్మకు ఇచ్చాడా? దానికి అతను విధించిన నిబంధనలు ఏమిటి? మూర్తి వృద్ధాశ్రమంలో ఎందుకు ఉంటున్నాడు? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.



## కన్నప్ప మూవీలో 'లవ్ సాంగ్' అవసరమా? విష్ణు రెస్పాన్స్ ఇదే!

టాలీవుడ్ స్టార్ హీరో మంచు విష్ణు లీడ్ రోల్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'కన్నప్ప'. ఈ సినిమాను ముకేశ్ కుమార్ సింగ్ తెరకెక్కిస్తున్నారు. ఏప్రిల్ 25న వరల్డ్‌వైడ్‌గా ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేశారు. అందులో భాగంగా ఇప్పటికే ట్రైలర్, సాంగ్స్ రిలీజ్ అయ్యాయి. అయితే రీసెంట్‌గా రిలీజైన 'లవ్ సాంగ్'పై సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. దీనిపై హీరో విష్ణు లేటెస్ట్‌గా పాల్గొన్న ఇంటర్వ్యూలో స్పందించారు.'భక్తి సినిమాలో గ్లామర్ అవసరమా?' అనే పాయింట్పై ఆయన మాట్లాడారు. 'భక్త కన్నప్ప'లోనూ ది బెస్ట్ లవ్ సాంగ్స్ ఉన్నాయని పేర్కొన్నారు. '2వ శతాబ్దంలో దుస్తులు ఏ విధంగా ఉండేవి? విమర్శించాలనే కోణంలోనే కొందరు చూస్తారు. శివుడి పాటను కూడా విమర్శించిన వారు ఉన్నారు. ఆ విమర్శలు చూసి నవ్వుకున్నా. నేను సినిమా తీస్తున్నా. డాక్యుమెంటరీ కాదు. అందుకే అన్ని కమర్షియల్ అంశాలు ఉంటాయి' అని విష్ణు అన్నారు.వాళ్లకు సినిమా చూపించను!ఇక ఈ సినిమా ఓటీటీ హక్కుల విక్రయం గురించి కూడా మాట్లాడారు. ఈ సినిమాను ఏ ఓటీటీ సంస్థలకు చూపించనని అన్నారు. 'నేను పెట్టిన బడ్జెట్కు ఓటీటీకి అమ్మితే సేఫ్ కాను. ఓటీటీ సంస్థలకు నా సినిమా చూపించను. మా మార్కెటింగ్ టెక్నిక్స్ మాకు ఉంటాయి. ఈ సినిమా నా కెరీర్లో పెద్ద రిస్క్గా భావిస్తున్నా. శివుడే కాపాడతాడనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నారు.సినిమా విషయానికి వస్తే, భారీ బడ్జెట్, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో ఈ సినిమాను మేకర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్, నయనతార, శివ రాజ్కుమార్, బ్రహ్మానందం, మోహన్ బాబు, ప్రీతి ముకుందన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 24ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. మలయాళ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ స్టీఫెన్ దేవస్సే, దిగ్గజ మ్యూజిక్ డైరెక్టర్ మణిశర్మ ఈ చిత్రానికి సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు.

## బ్రేకప్ అంటూ ప్రచారం అంతలోనే



విజయ్ మిల్క్ బ్యూటీ తమన్నా భాటియా విజయ్ వర్మకి బ్రేకప్ అయినట్లు కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ జంట హోలీ వేడుకల్లో సందడి చేసింది. బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ ఏర్పాటు చేసిన హోలీ సంబరాల్లో తమన్నా, విజయ్ వర్మ పాల్గొన్నారు.
విడివిడిగా! అయితే ప్రేమలో ఉన్నప్పుడు ఏ ఈవెంట్‌కు అయినా కలిసి వెళ్లే ఈ జంట, తాజాగా హోలీ వేడుకల్లో వేర్వేరుగా పాల్గొంది. వీరిద్దరూ విడివిడిగా రవీనా ఇంటికి వచ్చారు. ఫొటోగ్రాఫర్లను పలకరించి, హోలీ శుభాకాంక్షలు తెలిపారు. బ్రేకప్ వార్తల వేళ వీరిద్దరూ ఒకే కార్యక్రమంలో పాల్గొనడం ఆసక్తిగా మారింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.2023లో 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్‌సిరీస్‌లో ఈ ఇద్దరూ స్క్రీన్ స్పేస్ షేర్ చేసుకున్నారు. అప్పుడే వీరిద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారింది. స్వయంగా వాళ్లే తమ రిలేషన్షిప్ కన్ఫార్మ్ చేశారు. కొంత కాలానికే డేటింగ్ ప్రారంభించారు. పబ్లిక్, రెడ్ కార్పెట్ ప్రదర్శనలు, డేట్ నైట్ ఔటింగ్స్లో కనిపించారు. ప్రొఫెషనల్గా ఒకరికొకరు సపోర్ట్ చేసుకోవడమే కాకుండా ఫ్యాన్స్కి ఫేవరెట్ కపుల్గా మారారు. కానీ, ఇటీవల పెళ్లి, కెరీర్ విషయంలో వీరి మధ్య మనస్పర్థలు వచ్చాయని అందుకే తమ రిలేషన్‌షిప్‌కు ముగింపు పలికారని బీటౌన్లో ప్రచారం మొదలైంది. రిలేషన్‌షిప్ ఎండ్ చేసి, కేవలం ఫ్రెండ్స్‌గా కొనసాగాలని డిసైడ్ అయ్యారని టాక్. సోషల్ మీడియా అకౌంట్లలో కూడా కలిసి ఉన్న ఫొటోలు తొలగించడం వల్ల పుకార్లకు బలం చేకూరింది. మరి ఈ విషయంపై ఈ జంట ఇప్పటి వరకూ స్పందించలేదు.